
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 175 | శుక్రవారం 30 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ





నీట మునిగిన పంటల పరిశీలన.. రైతులతో ముఖాముఖి

పశ్చిమ గోదావరి పర్యటనలో సీఎం చంద్రబాబు

రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున జమ..

(అంకుశం, అమరావతి, అక్టోబర్ 30):

అర్నబ్ తుఫాను ప్రభావంతో అతలాకుతలమైన ప్రాంతాల్లో బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం, మొగల్తూరు మండలాల్లో ఆయన పర్యటించారు. కొత్త నవరసపురంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం మాట్రేవు గ్రామంలోని తుఫాను పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. తుఫాను వల్ల పంటలు, కొబ్బరి తోటలు, విద్యుత్ వ్యవస్థకు జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. నరసాపురం మండలం కొత్త నవరసపురంలో నీట మునిగిన వరి పొలాలను ముఖ్యమంత్రి - మిగతా2లో

సముద్రంలో చిక్కుకున్న నౌక..

-- రంగంలోకి దిగిన భారత తీర రక్షక దళం


-- హెలికాప్టర్ సాయంతో 20 మంది తరలింపు

(అంకుశం, అమరావతి, అక్టోబర్ 30):

తుపాను సృష్టించిన బీభత్సంతో బంగాళాఖాతంలో చిక్కుకున్న భారీ సరకు రవాణా నౌకలోని 20 మంది సిబ్బందిని భారత తీర రక్షక దళం (ఇండియన్ కోస్ట్‌గార్డ్) సురక్షితంగా కాపాడింది. ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపంలోని అంతర్వేది వద్ద సముద్రంలో నిలిచిపోయిన ఎంవీ సిగ్మా పెర్ల్ నౌక నుంచి వారందరినీ హెలికాప్టర్ సాయంతో ఒడ్డుకు తరలించారు. 180 మీటర్ల పొడవున్న ఎంవీ సిగ్మా పెర్ల్ సరకు రవాణా నౌక విశాఖపట్నంలో సరకు దించిన అనంతరం సముద్ర ప్రయాణం చేస్తుండగా తుపాను ప్రభావంతో బంగాళాఖాతంలో బలమైన గాలులకు సముద్రం అల్లకల్లోలంగా మారడంతో నౌక నియంత్రణ కోల్పోయింది. దిశను మార్చుకునే సామర్థ్యం కోల్పోయి అంతర్వేది సమీపంలోని తక్కువ లోతు ఉన్న సముద్ర ప్రాంతంలో ఇసుకలో చిక్కుకుపోయింది. దీంతో నౌకలోని సిబ్బంది ప్రమాదంలో చిక్కుకున్నారనే సమాచారం అందగానే భారత తీర రక్షక దళం అప్రమత్తమైంది. సిబ్బందిని కాపాడేందుకు సమన్వయంతో చెన్నై నుంచి 'సుజయ్' అనే ఆఫ్‌షోర్ పెట్రోలింగ్ నౌకను సహాయక చర్యల కోసం తెప్పించి సిబ్బందిని తరలించారు. మరోవైపు పశ్చిమగోదావరి జిల్లా మొగల్పురంలోని వైమానిక కేంద్రం నుంచి హెలికాప్టర్ ద్వారా కూడా సహాయక చర్యలు ప్రారంభించారు. సముద్రంలో చిక్కుకున్న నౌకను అక్కడి నుంచి బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఏపీఈఆర్‌సీ సభ్యుడి ప్రమాణ స్వీకారం

(అంకుశం, అమరావతి, అక్టోబర్ 30):



ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) సభ్యుడిగా (న్యాయ విభాగం) సీనియర్ న్యాయవాది అంచా పాండు రంగారావు శుక్రవారం విజయవాడలోని చీఫ్ సెక్రటరీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఐదేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. పాండు రంగారావు గుంటూరు జేకేసీ కళాశాలలో డిగ్రీ చదివి అనంతరం పూణే విశ్వవిద్యాలయం నుంచి ఎల్.ఎల్.బి., ఎల్.ఎల్.ఎం. పట్టాలను పొందారు.

పోలీసుల కనుసన్నల్లో ఎన్నికల అరాచకాలు

వైయస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నా విచారణ లేదు

ప్రశాంతమైన పులివెందులలో కక్షలకు చంద్రబాబు ఆజ్యం

మీడియా సమావేశంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆరోపణ

(అంకుశం, అమరావతి, అక్టోబర్ 30):

పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికలను ప్రశాంతంగా జరగనీయకుండా కూటమి నేతలు భారీ స్కెచ్ వేశారని, ప్రభుత్వ పెద్దల అండదండలతో అరాచకాలకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీకి చెందిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మండిపడ్డారు. పులివెందుల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీఐజీ కోయ ప్రవీణ్ కనుసన్నల్లో అరాచకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న పులివెందుల ప్రాంతాన్ని సీఎం చంద్రబాబు, టీడీపీ నేత బీటెక్ రవి, జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ ప్రాంతంలో మళ్లీ కక్షలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. అందుకే ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి వెబ్‌కాస్టింగ్, లైవ్ ఫుటేజ్ - మిగతా2లో

అనంతలో కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

అనంతపురం ప్రశాంతంగా ఉండాలంటేలివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

రోడ్ షోలో వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, సీపీఐ నేత జగదీష్, మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్



అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 30 :

అనంతపురం నగరం ప్రశాంతంగా ఉండాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. మేయర్, కార్పొరేటర్ ఎన్నికల్లో వైసీపీ, సీపీఐ అభ్యర్థులకు ప్రజలు పట్టం కట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు శుక్రవారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల హాస్టల్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు వైఎస్ఆర్‌సీపీ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురంలో పరిస్థితి ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని కోరారు. మరోసారి పొరపాటు చేస్తే అనంతపురం కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోతుందని అన్నారు. గత ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ కంటే ఎక్కువగా సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక ఉన్న పథకాలను కూడా నిలిపివేశారన్నారు. రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా మార్చేశారని విమర్శించారు. జిల్లా కేంద్రమైన - మిగతా2లో

ఇస్కాన్ వేదిక్ కల్చరల్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ

ముఖ్య అతిథిగా హాజరైన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్





అంకుశం న్యూస్ విజయవాడ అక్టోబర్ 30 ఇస్కాన్ విజయవాడ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఇస్కాన్ వేదిక్ కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఈరోజు భూమి పూజ కార్యక్రమం గొల్లపూడిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ భూమి పూజ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించి, ఇస్కాన్ వేదిక్ కల్చరల్ సెంటర్ నిర్మాణం విజయవంతంగా పూర్తయి, ప్రజలకు ఆధ్యాత్మిక సేవలు అందించాలని ఆకాంక్షించారు.

భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణకు ఇస్కాన్ కృషి

భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, వేద విజ్ఞానం ప్రపంచవ్యాప్తంగా విశిష్టమైన గుర్తింపును పొందాయని, వాటి గొప్పతనాన్ని భావితరాలకు అందించడంలో ఇస్కాన్ వంటి ఆధ్యాత్మిక సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఇస్కాన్ వేదిక్ కల్చరల్ సెంటర్ నిర్మాణం విజయవాడ నగరానికి మరో ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనుందని, ఈ కేంద్రం ద్వారా ప్రజలకు ఆధ్యాత్మిక చింతన, సాంస్కృతిక విలువలు, భారతీయ సంప్రదాయాలపై మరింత అవగాహన కలిగే అవకాశం ఉంటుందని తెలిపారు.

నేటి ఆధునిక సమాజంలో యువతకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వేద విజ్ఞానం గురించి తెలియజేయడం ఎంతో అవసరమని, ఆధ్యాత్మికత మనిషిలో నైతిక విలువలను పెంపొందించడంతో పాటు సమాజంలో సానుకూల ఆలోచనలకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా విజయవాడకు మరింత గుర్తింపు

విజయవాడ నగరం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైనదని, ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంతో పాటు అనేక పుణ్యక్షేత్రాలు నగరానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో ఇస్కాన్ వేదిక్ కల్చరల్ సెంటర్ నిర్మాణం విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను మరింత పెంచనుందని, భక్తులకు, ఆధ్యాత్మిక చింతన కలిగిన వారికి ఈ కేంద్రం ఒక ముఖ్యమైన వేదికగా నిలవనుందని ఆకాంక్షించారు.

ఆధ్యాత్మికత, సంస్కృతి, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి విశేష సేవలు అందిస్తున్న ఇస్కాన్ విజయవాడ సంస్థ చేస్తున్న కృషిని ఎంపీ కేశినేని చిన్ని అభినందించారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు, వేద పండితులు, భక్తులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థి డాక్టర్ కాట్రావతు రామును ఆశీర్వదించండి-వేగుళ్ల పట్టాభిరామయ్య

వైఎస్సార్‌సీపీకి అండగా నిలవండి

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం

ఒకటో వార్డులో పిల్లి శిరీష రాణితో కలిసి చౌదరి ఎన్నికల ప్రచారం



తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 30: మండపేట పురపాలక సంఘం ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ చైర్‌పర్సన్ అభ్యర్థి డాక్టర్ కాట్రావతు రామును ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి పిలుపునిచ్చారు. మండపేట పట్టణంలోని ఒకటో వార్డులో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థి పిల్లి శిరీష రాణి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థితో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా పట్టాభిరామయ్య చౌదరి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసే వైఎస్సార్‌సీపీకి ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. సామాన్య ప్రజల సమస్యలను గుర్తించి, వారి అభ్యున్నతికి కృషి చేసే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. మండపేట పురపాలక సంఘంలో ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించేందుకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆదివారం జరగనున్న పురపాలక ఎన్నికల్లో మొత్తం 36 వార్డుల్లోనూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన చైర్‌పర్సన్ అభ్యర్థి డాక్టర్ కాట్రావతు రామును ప్రజలందరూ ఆశీర్వదించాలని, ఒకటో వార్డు అభ్యర్థి పిల్లి శిరీష రాణిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు నాయకులు యాళ్ల శ్రీను, రెడ్డి రత్తయ్య, మీసాల రమణ, పిల్లి శ్రీను, సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకే గంగాధర్, జుట్టుక రమణ, పిల్లి ఉషారాణి, రాయుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కనుసన్నల్లో ఎన్నికల అరాచకాలు

-మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేయాలని హైకోర్టులో పిటిషన్ వేశామన్నారు. పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎలాగైనా అడ్డదారిలో గెలవాలన్న కుట్రతో వెన్నుపోటు పార్టీ భారీ స్కెచ్ వేశారన్నారు. ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున జనాన్ని పులివెందులకు తరలిస్తున్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా కూడా మా కార్యకర్తలు, అభ్యర్థులపై దాడులు చేస్తున్నారు. మా కార్యకర్త సునీతకు చెందిన షాపును, హరిబాబుకు చెందిన రెండు బైకులను పెట్రోల్ పోసి తగులబెట్టారు. అందుకు సంబంధించిన వీడియో ఫుటేజ్‌లో నిందితులు స్పష్టంగా కనిపిస్తున్నారు. అయినా పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. 33వ వార్డులో మా అభ్యర్థి నిరంజన్‌రెడ్డికి చెందిన ట్రక్కును, ఎస్టీ అభ్యర్థి అంజినప్ప బైకును తగులబెట్టారు. అంజినప్ప ఇంటిపై కూడా పెట్రోల్ పోశారు. గుడ్డునగరిగుట్టలో మా సీనియర్ కార్యకర్త నాగరాజుకు చెందిన ఎక్స్‌యూవీ వాహనాన్ని సైతం తగులబెట్టారు. ఇన్ని ఘటనలకు సంబంధించిన ఆధారాలు ఇచ్చినా నిందితులను కనీసం విచారణకు పిలవలేదన్నారు. పులివెందుల అభివృద్ధి, రైతుల సంక్షేమం విషయంలో వైఎస్సార్, జగన్ చేసిన కృషి ప్రజలు ఒకసారి గుర్తు చేసుకుని ఓటు వేయాలని కోరారు.

అనంతలో కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

-మొదటిపేజీ తరువాయి

అనంతపురంలో దోపిడీపాలన సాగుతోందన్నారు. కూటమి నాయకులకు డబ్బులు ఇస్తేనే ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరుగుతున్నాయని అన్నారు. అనంతపురం మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో పాటు 60 డివిజన్లలో వైసీపీ అభ్యర్థులను, 2 డివిజన్లలో సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ నిరంకుశంగా జరుగుతోందని మండిపడ్డారు. పోరాటాల అనంతపురంలో అరాచకాలు సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆయన అనుచరులు సాగించిన అరాచకాలను ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. నగరంలో సామాన్యుల నుంచి వ్యాపారుల వరకు ఎవరూ కూడా మనశ్శాంతిగా బతికే పరిస్థితి లేదన్నారు. ఇల్లు కట్టుకోవాలన్నా డబ్బులు ఇచ్చుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని తెలిపారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండాపోతుందని అన్నారు. వైఎస్ఆర్‌సీపీని గెలిపిస్తే జిప్రశాంత అనంతపురంతో పాటు అవినీతిపరులు, దౌర్జన్యకారుల నుంచి రక్షణ కల్పిస్తామని తెలిపారు. ప్రజలను కాపాడుకుంటాం.. కాపలాదారులుగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. మేయర్ ఎన్నికల్లో గెలవడానికి ఢిల్లీ నుంచి డబ్బు మూటలతో వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్నదమ్ముల్లా ఉన్న మన మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే అవినీతికి లైసెన్స్ ఇచ్చినట్టేనని అన్నారు. పోలింగ్ సమయంలో కూటమి నేతల దౌర్జన్యాలకు ఎవరూ భయపడొద్దని, కార్యకర్తలను తాకాలంటే ముందుగా తనను దాటాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ నుంచి కౌంటింగ్ వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు ధైర్యంగా వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసిన జగన్‌కు.. అపద్ధపు హామీలు, అరాచక పాలన సాగిస్తున్న చంద్రబాబుకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు జోక్యంతో 19 చోట్ల మళ్లీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందంటే కూటమి నాయకులు ఎలాంటి కుట్రలు, అరాచకాలు చేశారో ప్రజలు గమనించాలన్నారు. అనంతపురం మేయర్‌గా రమేష్‌తో పాటు 62 డివిజన్లలో వైసీపీ, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సీపీఐ రాష్ట్ర నేత జగదీష్ మాట్లాడుతూ వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. రమేష్ గౌడ్ గెలుస్తాడనే ఢిల్లీలో వణుకు మొదలైందని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పథకాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయినట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని దొడ్డిదారిలో ప్రయత్నాలు జరుగుతున్నాయని, అందరూ కలిసికట్టుగా ఎదుర్కొని రమేష్‌గౌడ్‌ను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఏ ఇంటికి వెళ్లినా తాము గత ఎన్నికల్లో కూటమికి ఓటు వేసి తప్పుచేశామని చెబుతున్నారని తెలిపారు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉన్న అనంత వెంకటరామిరెడ్డి వంటి లీడర్‌ను పోగొట్టుకున్నామని బాధపడుతున్నారన్నారు. భూగర్భ విద్యుత్ కేబుల్, విమానాశ్రయం అంటూ

నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ

-మొదటిపేజీ తరువాయి

పరిశీలించారు. పంట నష్టంపై రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎంత మేరకు పంటల బీమా చేయిస్తున్నారని ఆరా తీశారు. రైతులు పడిన కష్టం, చిందించిన చెమట వృథా కాకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా కూడా రైతులకు నష్టాన్ని భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పంట కాలువల్లో కొన్ని చోట్ల నీటి ప్రవాహం సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చంద్రబాబు.. గోదావరి డెల్టా ప్రాంతంలో కాలువల ఆధునీకరణ కోసం రూ.3 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ పనుల ద్వారా సాగునీటి సమస్యలతో పాటు ముంపు సమస్యలను కూడా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. నరసాపురం ప్రాంతంలో తుఫాను కారణంగా కూలిన విద్యుత్ స్తంభాలు, చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించారు. విద్యుత్ సిబ్బంది, కార్మికులు వేగంగా పనిచేస్తుండటాన్ని అభినందించారు. అనంతరం నరసాపురం నుంచి మాట్రేవు వెళ్లే మార్గంలో దెబ్బతిన్న కొబ్బరి తోటలను పరిశీలించారు. కొబ్బరి చెట్లు నేలకూలడంతో రైతులకు జరిగిన నష్టంపై ఆరా తీశారు. మాట్రేవు గ్రామంలోని తుఫాను షెల్టర్‌ను సందర్శించిన అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. అర్నబ్ తుఫాను ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించినట్లు తెలిపారు. గతంతో పోలిస్తే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని, అయినప్పటికీ దురదృష్టవశాత్తూ ఏడుగురు మృతి చెందారని తెలిపారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించారు. తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకుపైగా విద్యుత్ స్తంభాలు నేలకూలినట్లు చెప్పారు. తుఫాను ప్రభావంతో ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాలోనే 12,500 చెట్లు నేలకూలాయని ముఖ్యమంత్రి తెలిపారు. నీట మునిగిన పంటలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మత్స్యకారులు, కొబ్బరి రైతులకు కూడా న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.

రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున జమ..

పీఎం--కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల కింద రెండో విడత నిధులను శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చంద్రబాబు తెలిపారు. ఏడాదికి మూడు విడతల్లో మొత్తం రూ.20 వేలు అందిస్తామని హామీ ఇచ్చామని, అందులో భాగంగా రెండో ఏడాది రెండో విడతగా రూ.7 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. తుఫాను సమయంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సిబ్బందిని ముఖ్యమంత్రి అభినందించారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఉక్కుపాదం

పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు వెనుకాడం

ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు

జిల్లా ఎస్పీ పి. జగదీష్,



అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 30 అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరగాలనిమున్సిపల్ ఎన్నికల సందర్భంగా గొడవలు, ఘర్షణలు, అల్లర్లు సృష్టించి ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసు శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని లిజిల్లా ఎస్పీ పి. జగదీష్ లి హెచ్చరించారు. ఎన్నికల పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని చూస్తే సహించేది లేదని, హింసాత్మక ఘటనలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు అవసరాన్ని బట్టి రౌడీషీట్లు తెరుస్తామని స్పష్టం చేశారు. పరిస్థితుల తీవ్రత, చట్టపరమైన అర్హతలను బట్టి పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో రాజకీయ విభేదాలను వ్యక్తిగత కక్షలుగా మార్చుకుని దాడులకు దిగడం, ప్రత్యర్థులను బెదిరించడం, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, పోలింగ్ ప్రక్రియకు ఆటంకం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల తర్వాత కూడా నేరచరిత్ర వెంటాడుతుందని, కేసులు, రౌడీషీట్లు, ఇతర చట్టపరమైన చర్యలతో భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల్లో పాల్గొనండి ..

ప్రజాస్వామ్యాన్ని, చట్టాన్ని గౌరవించండి. ప్రజల స్వేచ్ఛాయుత ఓటు హక్కుకు భంగం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు. అని జిల్లా ఎస్పీ జగదీష్ హెచ్చరించారు

సెపక్ తక్రా, కో- కో జిల్లా జట్ల ఎంపికలు



అంకుశం న్యూస్ ఉరవకొండ అక్టోబర్ 30 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో స్థానిక ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సెపక్ తక్రా, కో-కో క్రీడల్లో అండర్-14, అండర్-17, అండర్-19 బాలబాలికల జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎల్. నాగరాజు, స్కూల్ గేమ్స్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఎంఈఓ ఈశ్వరప్ప,ఏడీ ఎస్ఎస్ఏ గ్రిక్స్ మీట్ కార్యదర్శి సంజీవ్ కుమార్, సత్యసాయి జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ కార్యదర్శి రాంబాబు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని, క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో జిల్లా వ్యాప్తంగా సుమారు 700 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేశారు.ఎంపికైన జిల్లా జట్లు త్వరలో వివిధ జిల్లాల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో అనంతపురం జిల్లా తరఫున పాల్గొంటాయని స్పోర్ట్స్ కోఆర్డినేటర్ మారుతి ప్రసాద్ తెలిపారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

విడపనకల్‌లో కర్ణాటక మద్యం స్వాధీనం, ఒకరిపై కేసు నమోదు



అంకుశం న్యూస్ ఉరవకొండ అక్టోబర్ 30 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యాన్ని పురస్కరించుకుని, అనంతపురం జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ప్రసాద్, డిపిఈఓ రామ్ మోహన్ రెడ్డిల ఆదేశాల మేరకు అక్రమ మద్యం రవాణా, అమ్మకాల పై దాడులు, తనిఖీలను మరింత ఉధృతం చేసినట్లు ఉరవకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. రవిచంద్ర తెలిపారు.శుక్రవారం ఉరవకొండ ఎక్సైజ్ సిబ్బంది ప్రత్యేక దాడులు నిర్వహించారు. విడపనకల్ గ్రామ శివారులోని విడపనకల్ – కొత్తకోట రోడ్డు క్రాస్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అతని వద్ద నుండి 25 కర్ణాటక రాష్ట్రానికి చెందిన 'హేవార్డ్స్ చీర్స్ విస్కీ' టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తిని విడపనకల్లు గ్రామానికి చెందిన గునక రామాంజనేయులుగా గుర్తించి, అతనిపై ఉరవకొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ వెల్లడించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విస్తృతంగా టిడిపి ఎంపీటీసీ ప్రచారం

బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ అక్టోబర్ 30 రోటరీ పురం టిడిపి ఎంపిటిసి అఖిల్ యాదవ్ శుక్రవారం సాయంత్రం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. హోటల్ లో నుంచి మంచి స్పందన వస్తుందని ఎంపీటీసీ అభ్యర్థి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లేష్ సోము శంకర్ రెడ్డి నరేంద్రనాథ్ యాదవ్ సాయి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా రంగానికి ఒక వరం మం చో ఫెర్రర్







ఆర్డీటీ క్రికెట్ టాలెంట్ హంట్ అండర్-18 సత్యసాయి జిల్లా ఎంపికలు ప్రారంభం

మచ్చా రామలింగారెడ్డి చైర్మన్, ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ

అంకుశం న్యూస్అనంతపురం అక్టోబర్30 జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి క్రికెటర్లను తయారు చేయడమే లక్ష్యం గా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి యువ క్రీడాకారులను క్రికెటర్లను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో వారిని గుర్తించి ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న మంచో ఫెర్రర్ జిల్లాకు ఆర్డిటి ఒక వరం లాంటిది అని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించి క్రికెట్ రంగంలో జిల్లాకు ప్రత్యేక స్థానం తీసుకొచ్చిన ఘనత ఆర్డీటీదే అని నిత్యం క్రీడారంగ అభివృద్ధి కోసం ఆర్డీటి డైరెక్టర్ మాంచో ఫెర్రర్ విశేషంగా కృషి చేస్తున్నారని ఎందరో రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి క్రికెటర్లను తయారు చేయడంలో ఆర్డిటి పాత్ర ఎనలేనిదని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు. అనంతపురం నగరంలో ఆర్డిటి ఆధ్వర్యంలో రూరల్ క్రికెట్ టాలెంట్ అండర్ 18 రెండవ దశ ఎంపిక కార్యక్రమం అనంత క్రీడా మైదానం నందు శుక్రవారం ఉదయం ప్రారంభమైంది సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అండర్ 18 యువ క్రికెటర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మచ్చ రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ, సెలక్షన్ కమిటీ సభ్యులు ఇంతియాజ్, యోగానంద, వెంకటేష్ ఆర్డిటి కోఆర్డినేటర్ ప్రవీణ్ ఆర్డిటి క్రికెట్ కోచ్లు రఫీ, హరినాథ్ రెడ్డి, విజయరాజు తదితరులు పాల్గొన్నారు అన్వేషణలో భాగంగా క్రికెట్ టాలెంట్ హంట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి యువ క్రికెటర్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా (18 సంవత్సరాల్లోపు యువకులు) పెద్ద ఎత్తున పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నదన్నారు..... ఇప్పటికే అండర్ 15, అండర్ 12 విభాగాల్లో యువ క్రికెటర్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపుగా 600 మందికి పైగా యువ క్రికెటర్ల ప్రతిభను పరిశీలించడం జరిగిందని ఇప్పుడు అండర్ 18 సత్యసాయి, అనంతపురం జిల్లా యువ క్రికెటర్ల ప్రతిభను పరిశీలించి మూడవ దశ ఎంపికకు యువ క్రికెటర్లను ఎంపిక చేయడం చేయడం జరుగుతుందని మచ్చ రామలింగారెడ్డి వివరించారు మూడు దశల్లో ఎంపిక పూర్తి అయిన తర్వాత ప్రతి గ్రూపులో ప్రతిభ వున్న యువ క్రికెటర్లను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రికెటర్లుగా తయారు చేయాలన్నదే ఆర్డిటి లక్షమని వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మచ్చ రామలింగారెడ్డి వివరించారు సమావేశం అనంతరం అండర్ 18 సత్యసాయి



జిల్లా యువ క్రికెటర్లను మచ్చ రామలింగారెడ్డి కి కమిటీ పరిచయం చేసిన అనంతరం ఎంపిక పోటీలు లాంఛనంగా ప్రారంభించారు

చివరి రోజు మిన్నంటిన కూటమి ప్రచార హోరు





ప్రచారంలో కేంద్ర మంత్రి తోఖన్ సాహు, మాధవ్ సహా కీలక నేతలు

ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో భారీ రోడ్ షో

కూటమి ర్యాలీకి పోటెత్తిన జనసందోహం.. 3పార్టీల్లో జోష్

మేయర్ అభ్యర్థి ఇస్తున్న ప్రతి హామీకి నాది బాధ్యత కేంద్ర మంత్రి తోఖన్ సాహు

అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కు నిధులు ఇస్తామని ప్రకటన

మీ ఓటు చాలా విలువైనది అనవసరంగా వృథా చేసుకోవద్దన్న బాబు మోహన్

మేయర్ తో పాటు 62 స్థానాల్లో గెలుస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అంకుశం న్యూస్,అనంతపురం,అక్టోబర్:30: అనంతపురం నగరంలో చివరి రోజు కూటమి పార్టీల మున్సిపల్ ఎన్నికల ప్రచారం హోరెత్తింది.కూటమి అభ్యర్థుల తరుఫున హేమా హేమీలు రంగంలోకి దిగి ప్రచారాలు నిర్వహించారు.శుక్రవారం జరిగిన ప్రచారంలో కేంద్ర సహాయ మంత్రి తోఖన్ సాహు,రాష్ట్ర మంత్రి సత్యకుమార్,పీవీఎన్ మాధవ్,ఎంపీ అంబికా,ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,ప్రముఖ నటుడు బాబు మోహన్ పాల్గొన్నారు.నగరంలో టవర్ క్లాక్ నుండి గాంధీ బజార్ వరకు వందలాది బైక్లతో భారీ రోడ్ షో నిర్వహించారు.నగర రహదారులన్నీ జనసందోహంతో పూర్తిగా స్తంభించిపోయాయి.తాడిపత్రి బస్టాండ్ గాంధీ సర్కిల్ బహిరంగ సభకు కూటమి మూడు పార్టీల శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు.సభలో కేంద్ర మంత్రి తోఖన్ సాహు మాట్లాడుతూ బీజేపీ మేయర్ అభ్యర్థి కె.అజేష్ బాబును ఆశీర్వదించడానికి తాను స్వయంగా ఢిల్లీ నుండి వచ్చానని చెప్పారు.అజేష్ బాబు నగర ప్రజలకు ఇస్తున్న ప్రతి హామీని నెరవేర్చే పూర్తి బాధ్యతను ప్రధాని నరేంద్ర మోడీ ప్రతినిధిగా తాను తీసుకుంటున్నానని భరోసా ఇచ్చారు.కేంద్రంలో మోడీ,రాష్ట్రంలో చంద్రబాబు-పవన్ లతో పాటు ఇక్కడ నగరంలో మేయర్ను గెలిపిస్తేనే 'త్రిబుల్ ఇంజన్ సర్కార్'బలం అందుతుందని,తద్వారా పట్టణాల అభివృద్ధి రాకెట్ వేగంతో సాగుతుందని స్పష్టం చేశారు.అనంతపురం దశాబ్దాల కల అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ డిపీఆర్ను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించిందని,దీనిని కచ్చితంగా పూర్తి స్థాయిలో మంజూరు చేయిస్తామని ప్రకటించారు.నగరంలోని ప్రధాన సమస్య అయిన డంపింగ్ యార్డును ఇక్కడి నుండి పూర్తిగా తొలగించి,వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్తో శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు.నగర సమగ్ర ప్రగతి కోసం 16వ ఆర్థిక సంఘం నిధులను పెద్ద ఎత్తున అనంతపురానికి తీసుకొస్తానని,స్వచ్ఛమైన మరియు సుందరమైన అనంతపురంగా తీర్చిదిద్దుతామని తోఖన్ సాహు హామీ ఇచ్చారు.ప్రముఖ నటుడు బాబు మోహన్ మాట్లాడుతూ ఓటు అనేది ఎంతో విలువైనదని,ప్రజలెవరూ తమ అమూల్యమైన ఓటును అమ్ముకోవద్దని,వృథా చేసుకోవద్దని పిలుపునిచ్చారు.తాను ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో,నటుడిగా హాస్యాన్ని పండించి జనాన్ని నవ్వించాను తప్ప ప్రజలను ఎప్పుడూ మోసం చేయలేదన్నారు.బీజేపీ వైపు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అండ ఉందని,మరి ఒంటరిగా మిగిలిపోయిన వైసిపి వైపు ఎవరున్నారని ప్రశ్నించారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంతోనే దేశం,రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని, ఓటర్లంతా ఆలోచించి కూటమికి పట్టం కట్టాలని కోరారు.అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రచారానికి ప్రజల నుండి వస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే కూటమి చారిత్రాత్మక విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.గత రెండున్నరేళ్ల కూటమి పాలనలో అనంతపురం నగరంలో రూ.350 కోట్లతో రికార్డు స్థాయిలో రోడ్లు,డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు కల్పించి,గత 15 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించామన్నారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన రూ.10 లక్షల కోట్ల అపారమైన అప్పుల వల్లే గతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని మండిపడ్డారు. ప్రస్తుతం రూ.107 కోట్ల కేంద్ర నిధులతో నగర తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార ప్రాజెక్ట్ పనులు చేపట్టామని చెప్పారు.అమృత్ తాగునీటి పథకం ద్వారా ప్రతి ఇంటికీ సురక్షితమైన నీటిని సరఫరా చేస్తామని, అనంతసాగర్ చెరువుకట్టను వాకింగ్ ట్రాక్,లైటింగ్తో అద్భుతమైన ట్యాంక్ బండ్గా సుందరీకరిస్తామన్నారు. డంపింగ్ యార్డును తొలగించి అక్కడ ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ మరియు నైట్ పార్కు తెస్తామని, ప్రతి ఇంటికీ పైప్లైన్ ద్వారా వంట గ్యాస్ అందిస్తామని వివరించారు.నడిమి వంకతో పాటు ఇతర వంకలకు సైడ్ వాల్స్ నిర్మించి ముంపు సమస్యకు శాశ్వత చెక్ పెడతామన్నారు.నగరంలోని ప్రముఖ కూడళ్లలో పబ్లిక్ టాయిలెట్లతో పాటు,మహిళల కోసం ప్రత్యేకంగా పింక్ టాయిలెట్లను'మరియు కాలుష్య నివారణ కోసం ఈవీ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు,డిజిటల్ లైబ్రరీలు నిర్మించి యువతకు ఉపాధి కల్పిస్తామని,నగర ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక అభివృద్ధి కమిటీని వేసి పారదర్శక పాలన అందిస్తామన్నారు.బీజేపీ మేయర్ అభ్యర్థి కె. అజేష్ బాబు గెలిస్తే ఢిల్లీ చూపు నిరంతరం అనంతపురం వైపే ఉంటుందని,మేయర్ అభ్యర్థితో పాటు 62 స్థానాల్లో కూటమి అభ్యర్థులందరినీ గెలిపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి -ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, అంకుశం న్యూస్ అక్టోబరు 30 సంక్షేమం, అభివృద్ధిని చూసి టీడీపీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. మరూరు, ఎం.బండమీదపల్లి, గాండ్లపర్తి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి జెడ్పీటీసీ గుండ్లమడుగు జయలక్ష్మి, ఎంపీటీసీ అభ్యర్థులు కొండపల్లి రాజేశ్వరి, దగ్గుపాటి శ్రీనివాసులు, ప్రతాప్ లను గెలిపించాలని అభ్యర్థించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి ఆటంకాలు కలిగించారని విమర్శించారు. గత వైసీపీ రాప్తాడు ఎమ్మెల్యే అక్రమాలకు తెరలేపి జేబులు నింపుకున్నారన్నారు. కార్యక్రమంలో
మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, సొసైటీ చైర్మన్ మరూరు గోపాల్, బోయ వెంకటరాముడు, గజ్జల నారాయణస్వామి, గంగలకుంట రమణ, కృష్ణ, పంపు ఇంద్ర, చీర్ల వెంకటేష్, ఉమాపతి, మేనకాదేవి, చంద్రాయుడు, పసుపుల కిష్ట,



రాజేంద్ర, పక్కీర్ రెడ్డి, సల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి తోఖన్ సాహుకి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అంకుశం న్యూస్,అనంతపురం,అక్టోబర్:30: స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరానికి విచ్చేసిన కేంద్ర గృహ నిర్మాణ,పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు.టోల్ గేట్ వద్ద కూటమి నాయకులతో కలిసి కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్వాగతం పలికారు.

మున్సిపల్ ఎన్నికల ముగింపు ప్రచారంలో బీజేపీ మహిళలు !



అంకుశశీ న్యూస్ ధర్మవరం అక్టోబర్ 30 శుక్రవారం ధర్మవరం మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగింపు రోజు కావడం తో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం యన్ డి ఏ బీజేపీ కార్యాలయం ఇంచార్జి కగ్గోలు హరీష్ బాబు ఆధ్వర్యంలో ధర్మవరం బీజేపీ మహిళలు శ్రీ మతి పాలగిరి వరలక్ష్మి రాయల్,శ్రీ మతి బీరే విజయలక్ష్మి తదితరులు ఇంటింటా ప్రచారం చేశారు.కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు గురించి పట్టణం లోని వివిధ వార్డులలో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం టీడీపీ మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి పరిసే సుధాకర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు గుండా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో నూతనంగా నిర్మించిన అనంత లాడ్జి ప్రారంభోత్సవం



అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:30: కదిరి--అనంతపురం బైపాస్ రోడ్డులోని కుటాగుళ్ల రైల్వే గేట్ సమీపంలో నూతనంగా నిర్మించిన అనంత లాడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని,రిబ్బన్ కట్ చేసి అనంత లాడ్జిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చెంచయ్య నాయుడు పాల్గొన్నారు.నూతనంగా ప్రారంభమైన అనంత లాడ్జి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

సంక్షేమ పాలన..అభివృద్ధి వైసిపి తోనే సాధ్యం వైఎస్సార్సీపీ ఎంపీటీసీ అభ్యర్థుల విజ్ఞప్తి



అంకుశం న్యూస్ విడపనకల్ అక్టోబర్ 30 : విడపనకల్ మండలం గడేకల్ గ్రామంలో శుక్రవారం ఎంపీటీసీల ఎన్నికల ప్రచారాన్ని ముమ్మారం చేసిన వైఎస్సార్సీపీ ఎంపీటీసీ అభ్యర్థులు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన ప్రజాసంక్షేమ కార్యక్రమాలు,గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తించి,రాబోయే ఎంపీటీసీ ఎన్నికల్లో తమను ఆదరించి గెలిపించాలని గడేకల్-1 ఎంపీటీసీ అభ్యర్థి కురుబ శకుంతల,గడేకల్-2 ఎంపీటీసీ అభ్యర్థి మొండి హంపయ్య ఓటర్లను కోరారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన వైఎస్సార్సీపీ పాలనలో పేదలు,రైతులు,మహిళలు,విద్యార్థులకు అందించిన సంక్షేమ ఫలాలను గుర్తుచేస్తూ అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్తున్నారు.గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేస్తున్నారు.గతంలో ప్రజలకు అందించిన సంక్షేమం..చేసిన అభివృద్ధే తమకు బలమని పేర్కొంటూ,ప్రజల ఆశీస్సులతో ఎంపీటీసీలుగా గెలిచి గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఓటర్లు అభివృద్ధిని,ప్రజా సంక్షేమాన్ని బేరీజు వేసుకుని తమ అమూల్యమైన ఓటును వైఎస్సార్సీపీ అభ్యర్థులకు వేసి,ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల బందోబస్తుకు 'అనంత కవచ్'

జిల్లా ఎస్పీ జగదీష్ వినూత్న ఆలోచనతో ప్రత్యేక యాప్ రూపకల్పన... ఆవిష్కరణ

1500 మంది పోలీసు సిబ్బంది లైవ్ లొకేషన్ కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం



అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 30 అనంతపురం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనంత జిల్లా ఎస్పీ జగదీష్ కొత్త ఆలోచనతో ఎత్తుగడతో నూతన ఆవిష్కరణ చేశారు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎస్పీ జగదీష్ ప్రత్యేక చొరవ చూపి ఒక యాప్ ని తయారు చేసి ఆవిష్కరించారు దీనివల్ల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే అవకాశం ఉంటుందని అనంత పోలీస్ శాఖ ఆశాభావంతో ఉందిఎన్నికల బందోబస్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తూ అనంతపురం జిల్లా పోలీసుశాఖ సరికొత్త ముందడుగు వేసింది. జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఐ వినూత్న ఆలోచన, ముందుచూపుతో ఐ'అనంత కవచ్ (ూాఅుఖ్ఖు ఖుఙుఒఎష్ఠ్ర)' పేరుతో ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించి ఎన్నికల భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేశారు. జిల్లా ఎస్పీ గారు ఇరోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో ఈ నూతన యాప్ ను ఆవిష్కరించారు. సుమారు 1,500 మంది పోలీసు సిబ్బందిని, అన్ని పోలింగ్ కేంద్రాలను ఒకే డిజిటల్ వ్యవస్థతో అనుసంధానిస్తూ సమర్థవంతమైన పోలీసు సమన్వయానికి శ్రీకారం చుట్టారు.

ఒకే యాప్‌లో మొత్తం జిల్లా పోలీసు వ్యవస్థ

జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను అక్కడి సీసీ కెమెరాల లొకేషన్లతో మ్యాపింగ్ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సుమారు 1,500 మంది పోలీసు సిబ్బంది వివరాలను యాప్‌లో అనుసంధానించారు. వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న మొబైల్ పార్టీల లైవ్ లొకేషన్లు కమాండ్ కంట్రోల్ కేంద్రానికి నిరంతరం చేరుతుంటాయి. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది నుంచి లేదా కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి నేరుగా సమస్యలను నమోదు చేసే సదుపాయం కల్పించారు.

ఏదైనా అనూహ్య ఘటన తలెత్తితే.. సమీపంలోని మూడు బృందాలకు అలర్ట్

ఎక్కడైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినా, అత్యవసర పరిస్థితి ఎదురైనా యాప్ ద్వారా సమాచారం అందించవచ్చు. వెంటనే సంఘటనా స్థలానికి అత్యంత సమీపంలో ఉన్న మూడు మొబైల్ పార్టీలకు అలర్ట్ వెళ్తుంది. దీంతో సమీప పోలీసు బృందాలు తక్షణమే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుంది.

పోలీసుల సంక్షేమానికీ ప్రాధాన్యం

ఎన్నికల విధుల్లో నిరంతరం శ్రమించే పోలీసు సిబ్బంది అవసరాలను కూడా ఎస్పీ జగదీష్ ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకున్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది భోజనం కోసం సైతం ఇదే యాప్ ద్వారా తెలియజేసే సదుపాయం కల్పించారు. విధి నిర్వహణతో పాటు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ఈ వినూత్న ఏర్పాట్లు చేశారు.

సాంకేతికతతో పటిష్టమైన భద్రత.. వేగవంతమైన స్పందన

ఎన్నికల సమయంలో ప్రతి పోలింగ్ కేంద్రం, ప్రతి పోలీసు సిబ్బంది, ప్రతి మొబైల్ పార్టీని ఒకే వ్యవస్థ పరిధిలోకి తీసుకురావడం ద్వారా సమన్వయం మరింత బలోపేతం కానుంది. సమస్య ఎక్కడ తలెత్తినా సమాచారం అందడం, సమీప బలగాలు వెంటనే స్పందించడం ద్వారా అవాంఛనీయ ఘటనలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ యాప్ ఎంతగానో దోహదపడనుంది. జిల్లాలో ప్రశాంతమైన, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా ఐజిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పోలీసుశాఖను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో అనంతపురం రూరల్ సబ్ డివిజన్ ఏఎస్పీ అశ్విన్ మణిదీప్ , అనంతపురం అర్బన్ డీఎస్పీ కరుణాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి గెలుపుతోనే సంక్షేమం

రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత,



అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 30 స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందనిఎన్నికల ముందు హామీలు ఇచ్చాం.. చెప్పిన మాట ప్రకారం చేస్తున్నాం.. భవిష్యత్ లో చేస్తూనే ఉంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాప్తాడు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ చైతన్య కిషోర్ అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో మేయర్, ఛైర్‌పర్సన్ మరియు జడ్పీటీసీ, ఎంపీటీసిలను గెలిపించాలని వారు కోరారు. అభ్యర్థుల నాయకత్వ సామర్థ్యాలు, అభివృద్ధి దార్శనికతను వివరించడంతో పాటు ఎన్డీయే ప్రభుత్వ విజయాలను వివరించారు. సూపర్ సిక్స్ హామీలు, మెగా డీఎస్సీ సహా ఇచ్చిన ప్రతి మాటను ఎన్డీయే ప్రభుత్వం నిలబెట్టుకుందని.. రాబోయే రోజుల్లోనూ నిరంతర సంక్షేమం, అభివృద్ధికి కూటమి పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. నిరంతర అభివృద్ధి, సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేయాలంటే సుస్థిరమైన ప్రభుత్వం ఎంతైనా అవసరమని ఓటర్లకు సూచించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, ప్రజాసేవ పట్ల కూటమికి ఉన్న అంకితభావాన్ని వివరిస్తూనే, గత ప్రభుత్వ విధ్వంసకర పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. కూటమిలోని మూడు పార్టీల ద్వారా ప్రజాసేవ పట్ల అంకితభావం, నిజాయితీ ఉన్న యువ, విద్యావంతులైన అభ్యర్థులకు కల్పిస్తున్న అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. అభివృద్ధిని వేగవంతం చేయడానికి, సంక్షేమ పథకాల పంపిణీని మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య సమన్వయం ఎంతో అవసరం అన్నారు. ప్రస్తుతం ఎదురైన 'అర్నబ్' తుఫాను ముప్పును ఎదుర్కోవడంలో ప్రభుత్వం చూపిన ముందస్తు సన్నద్ధత, నిరంతర పర్యవేక్షణ మరోసారి స్పష్టంగా కనిపించిందన్నారు. జిల్లా యంత్రాంగాలతో సమన్వయం, మరియు సకాలంలో తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించారు. ప్రజల భద్రత, సహాయక చర్యలకే ప్రభుత్వం పెద్దపీట వేసిన తీరును తెలియజేశారు. సమర్థవంతమైన స్థానిక పాలన, వేగవంతమైన అభివృద్ధి కోసం ఓటర్లందరూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కూటమి నేతలు విజ్ఞప్తి చేశారు.

పింఛన్ల పంపిణీ, తాగునీరు మరియు వ్యవసాయ పరిస్థితుల సమీక్ష

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



అంకుశం న్యూస్ పుట్టపర్తిసి.కె. పల్లి, అక్టోబర్ 30: శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శుక్రవారం రోజున సి.కె. పల్లి మండలం, అమిదాలకుంట,ఓబుళం పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో జరుగుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరియు ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అమిదాలకుంట గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ గారు తనిఖీ చేశారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సకాలంలో పింఛన్ అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఇద్దరు వయోవృద్ధులకు స్వయంగా వృద్ధాప్య పింఛన్లను (ూ్రా) అందజేశారు. గ్రామంలో త్రాగునీటి ఎద్దడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని గ్రామస్థులను ఆరా తీశారు. శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం ద్వారా ఉచితంగా సరఫరా అవుతున్న నీరు గ్రామంలోని అన్ని గృహాలకు చేరుతోందా లేదా కొన్ని వీధులకే పరిమితమైందా అనే అంశంపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, తాగునీటి సరఫరా తీరుపై వివరాలు సేకరించారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న పథకాలు, సహాయం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఉలవల విత్తనాల పంపిణీ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందనే అంశంపై అధికారులతో సమీక్షించి, ప్రణాళికాబద్ధంగా విత్తనాలు అందించాలని ఆదేశించారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటల వివరాలను కలెక్టర్ గారు రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాము ప్రస్తుతం వేరుశనగ పంటను ప్రధానంగా సాగు చేస్తున్నామని రైతులు కలెక్టర్ గారికి వివరించారు. ఈ పర్యటనలో జిల్లా, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి... తలుపుల అభివృద్ధికి సహకరించండి



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తలుపుల పంచాయతీలో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంకుశం న్యూస్,తలుపుల,అక్టోబర్:30: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థి గుండె షర్మిల,ఎంపీటీసీ అభ్యర్థిలు తలుపుల --3 శ్రీమతి చింతకుంట ఓబులేశ్వరి,తలుపుల --2 బొజ్జ మురళీ మోహన్ తో కలిసి గ్రామ ప్రజలను కలుసుకున్నారు.మహిళలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో చింతకుంట ఓబులేశ్వరి ప్రజలతో ముచ్చటించి,వారి ఆదరణ పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ప్రజలతో మమేకమవుతూ గ్రామాల్లో పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ గిరిధర్ రెడ్డి,మాజీ ఎంపీపీ మహమ్మద్ రఫీ,మాజీ కన్వీనర్ ఫయాజ్ అహ్మద్,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అవుల వివేకానంద రెడ్డి,బొజ్జ రమేష్,మండల ప్రధాన కార్యదర్శి బీసీ కాలనీ హరి,ఎల్ఐసి వలి,రెహమాన్, సుభహాన్,గంగాధర,అమీన్,బీసీ కాలనీ శ్రీనాథ్, రవి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మునిసిపల్ ఎన్నికల్లో 43వ వార్డ్ లో పోటీ చేస్తున్న అభ్యర్థి అనురాధని గెలిపించాలని జనసేన పార్టీ విస్తృత ప్రచారం



అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:30: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కదిరి మునిసిపల్ ఎన్నికల్లో 43 వ వార్డ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అభ్యర్థిని అనురాధకి గాజు గ్లాస్ గుర్తుపై పుర ప్రజలు తమ అమూల్యమైన ఓటును వేసి వేయించి గెలిపించాలని మీ వార్డ్ సమస్యలను పరిష్కరించి అభివృద్ధి కోసం తప్పకుండా కృషి చేస్తుంది కావున 43 వ వార్డ్ ప్రజలు ఆమెను మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఒక్క అవకాశం కల్పించండి అంటూ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన జనసేన పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్.ఇంటింటి ఎన్నికల ప్రచారంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,జన సైనికులు పాల్గొన్నారు.

జాహ్నవి రెడ్డికి భారీ మెజార్టీ సాధించేలా కృషి చేయాలి

సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ధారపనేని చంద్రశేఖర్, మానం మల్లికార్జున పిలుపు





కనిగిరి అక్టోబర్ 30 అంకుశం న్యూస్ కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో ఈనెల 5వ తేదీన జరగనున్న జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి బైరెడ్డి జాహ్నవి రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, మానం మల్లికార్జున ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలోని ఇరిగినేని నగర్ బీసీ కాలనీ, ఎస్సీ కాలనీల్లో ధారపనేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థికి మద్దతు తెలపాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాహ్నవి రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి అభ్యర్థి జాహ్నవి రెడ్డి ప్రచార కార్యక్రమంలో మిరియం సుబ్బరాయుడు, తిరివీధి ముకుందరావు, తిరి వీధి హజరత్ ,తిరి వీధి చంద్ర,మక్కా నాగరాజు, మానం నాగేశ్వరరావు, దేవరకొండ చెన్నకేశవులు, అంకయ్య, బాలయ్య, దండే వెంకటేశ్వర్లు , దండి వెంకటేశ్వర్లు (మాదరపాకం) చీమల దీన్ని మల్లికార్జున, ఇర్లా చిన్న వెంగయ్య,చెనికల రవి, చెనికల మల్లికార్జున, మానం నాగేంద్ర, మానం కిరణ్, చెనికల రామయ్య, చెనికల మాల కొండయ్య (బిస్కట్) మానం వెంకట బాజీ, ఇర్ల రాజు, ఇర్ల రమేష్, మానం వెంకట బాజీ, ఇర్ల చిర్రయ్య , జంగమయ్య, ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

అర్బన్ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మద్యం దుకాణాల మూసివేత

: జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..



అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 30 : అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోను- జిల్లాలో అర్బన్ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మద్యం దుకాణాలను మూసివేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురము మున్సిపల్ కార్పొరేషన్ మరియు దాని 5 కి.మీ. పరిధిలో, గుత్తి మునిసిపాలిటీ మరియు దాని 5 కిలోమీటర్ల పరిధిలో, గుంతకల్ మునిసిపాలిటీ మరియు దాని 5 కిలోమీటర్ల పరిధిలో, తాడిపత్రి మునిసిపాలిటీ మరియు దాని 5 కిలోమీటర్ల పరిధిలో, కళ్యాణదుర్గం పురపాలక సంఘం మరియు దాని 5 కిలోమీటర్ల పరిధిలో, రాయదుర్గం పురపాలక సంఘం మరియు దాని 5 కి.మీ. పరిధిలో ఎన్నికల పోలింగ్ సందర్భంగా 30/10/2026న సాయంత్రం 05:00 గంటల నుంచి 01/11/2026 వరకు, 02వ తేదీన రీపోలింగ్ ఉంటే ఆరోజు మరియు 03/11/2026 ఓట్ల కౌంటింగ్ వరకు మద్యం అమ్మకాలు (లిక్కర్ షాపులు, బార్లు, మిలిటరీ క్యాంటీన్, ఱణ-1 లైసెన్సులు, కల్లు దుకాణాలు మరియు డిస్టిలరీలు ఉ బ్రూవరీలు)పై నిషేధాన్ని అమలు చేయడం జరుగుతుందని, వాటిని మూసివేయడం జరుగుతుందని తెలిపారు.

అమ్మనబ్రోలు వారి ఇంట పెళ్లి సందడి



అంకుశం న్యూస్ ప్రకాశం అక్టోబర్ 30 ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు కీ.శే అమ్మనబ్రోలు సీతారామయ్య.....కుమారుడు ప్రస్తుత హైదరాబాద్ నివాసి....కస్టమ్స్ సెంట్రల్ ఎక్సైజ్ విశ్రాంత అధికారి శ్రీ రాంబాబు – శ్రీమతి నాగలక్ష్మి దంపతుల కనిష్ఠ పుత్రుడు చి. సీతారామ సూరజ్....కడప నివాసస్థులు శ్రీ వెన్నపూస ఎల్లా రెడ్డి – శ్రీమతి శారద ల కనిష్ఠ పుత్రిక చి.ల. సౌ. రమ్య ల వివాహం గురువారం రాత్రి హైదరాబాద్ బీరంగూడ ప్రణీత ప్రణవ్ నైట్ వుడ్స్ క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ లో వైభవోపేతంగా జరిగింది.బంధుమిత్రులు, పలు రంగాల ప్రముఖులు, నాటి అమ్మనబ్రోలు హైస్కూల్ సహ విద్యార్థులు పెద్ద సంఖ్య లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.